సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 29 జూన్ 2024 పేజీలు 9

# ఎమ్మెల్యే మర్రి మౌన దీక్ష

## ఆల్వాల్, ఇందిరాగాంధీ కూడలిని అభివృద్ధి పరచాలి

- అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు సహకరించడం లేదు : ఎమ్మెల్యే మర్రి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ కూడలిని అభివృ్ఎద్ధి పరచాలని మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఇతర బి. ఆర్. ఎస్. నాయకులతో కలసి శుక్రవారం మౌన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ కూడలిని అభివృ్ఎద్ధి పరచాలని, గతంలో లో కూడా ఈ కూడలిని అభివృ్ఎద్ధి చేయాలానే ఆలోచనతో ప్రతిపాదనలు, అనుతులు కూడా సిద్ధంగా ఉన్నాయని, రోడ్డు విస్తరణకు అనుమతి ఉన్న రోడ్డు విస్తరణ పనులను చేపట్టక పోవడం తో ప్రతి రోజు స్కూల్స్ కు, కంపెనీ లకు, లోకల్ బస్సులు ఇతర అన్ని రకాల వాహనాలు మిగతా 2లో

### అభివృద్ధి పనులు సకాలంలో

# పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరి ష్కారంతో పాటు అభివృ్ఎద్ధి పనులను సకాల ంలో పూర్తి చేసేందుకు ఎవరికి వారే కాకుండా ఆయా ప్రభుత్వ శాఖలు సమన్వయ ంతో పని చేయాలని, శంకుస్థాపనలు చేసిన పనులను జాప్యం జరగకుండా సత్వరమే పెండింగ్ పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా సమ స్యలు పరిష్కరించడానికి కావాల్సిన నిధులను జిల్లా మంత్రులతో మాట్లాడి తీసుకోవస్తానని ఎమ్మెల్యే మాధవరం కృ్ఎష్ణారావు అన్నారు. శుక్రవారం కె.పి.హెచ్.బి డివిజన్లోని పలు కాలనీలలో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీల అపార్ట్మెంట్ నుండి మొలకత్వ చెరువు వరకు జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. మిగతా 2లో

### పెండ్లి పేరిట మైనర్ బాలికపై

# మెకానిక్ లైంగిక దాడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికకు ఇన్స్టాల్ లో పరిచయమైన వ్యక్తి మాయ మాటలతో గుల్బర్గా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎసిపి శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ లు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆగాపురాకు చెందిన మెకానిక్ షేక్ అబ్బాస్ (23) 8వ తరగతి చదువుతున్న బాలికకు ఇన్స్టాలో పరిచయమయ్యాడు. గత ఏడు నెలలుగా బాలికతో చాటింగ్ చేస్తున్న అతను, మాయమాటలతో లోబరుచుకు న్నాడు. ఈనెల 24న ఇంటి నుంచి స్కూలుకు బయలుదేరిన బాలిక సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు నారాయణగూడ మిగతా 2లో

### విధులపట్ల ఆలసత్వం-నిర్లక్ష్యం వహించేవారిపై

# చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విధులపట్ల అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే, ఏమాత్రం సహించే దిలేదని,వారిమీద తప్పని సరిగ్గా చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. శుక్రవారం గోల్కొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,సెకండ్ ల్యాన్సర్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహి యుద్దీన్తోకల్సి ఆకస్మికంగా మిగతా 2లో

# విధులపట్ల ఆలసత్వం-నిర్లక్ష్యం వహించేవారిపై చర్యలు తప్పవు

**మొదటి పేజి తరువాయి :**పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల తరగతి గదులను సందర్శించి,నేరుగా విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం అందించిన టెక్ట్స్ బుక్స్,యూనిఫామ్స్ అందాయా లేదా అని విద్యార్థులను అడుగగా,అందుకు విద్యార్థులు టెస్ట్ బుక్స్ ఇంకా రాలేదని కలెక్టర్‌కు తెలిపారు. అదేవిధంగా మరికొందరు విద్యార్థులు యూనిఫామ్స్ ధరించకుండా తరగతి గదిలో కనిపించినప్పుడు, వారిని జిల్లా కలెక్టరు ఆరా తీయగా, అందుకు విద్యార్థులు యూనిఫామ్స్ ఇంకా ఇవ్వలేదని కలెక్టరు తెలిపారు. ఈ విషయమై డిప్యూటీ ఈ.ఓ.,డిప్యూటీ ఐ.ఓస్., ప్రధానోపాధ్యాయులను ,ఇంకా యూనిఫామ్స్,టెక్ట్స్ బుక్స్ ఏందుకు ఇవ్వలేదని కలెక్టరు వారిని ప్రశ్నించగా, అందుకు వారు సరియై న సమాధానం ఇవ్వక పోవడంతో,కలెక్టర్ వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విధులపట్ల వారి ఆలస త్వం,నిర్లక్ష్యం వహిం చడం కారణంగా డిప్యూటీ ఈ.ఓ. రమణ రాజు, డిప్యూటీ ఐ.ఓస్. మక్బూల్ అహ్మద్,ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వాజీద్ హాష్మీకి జిల్లా కలెక్టర్ తగిన షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ ార్యక్రమంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహి యుద్దీన్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**అదేవిధంగా 7వ ఫేస్ నుండి ఫోరమ్ మాల్ వరకు సర్వీస్ రోడ్డు వేయవలసిన మార్గాన్ని మాధవరం కృాఎష్ణారావు పరిశీలించారు. డ్రైనేజీ సమస్య సరిగా లేకపోవడం వల్ల పొంగిపొర్లుతున్న అధికారులు ఎందుకు పనులు చేపట్టడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కె.పి.హెచ్.బి కాలనీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలు కాలనీ అధ్యక్షులు వారి యొక్క సమస్యలను ఫిర్యాదులతో ద్వారా ఎమ్మెల్యే కృాఎష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ శ్రీల అపార్ట్మెంట్ నుండి ములకత్వ చెరువు వరకు జరుగుతున్న డ్రైనేజీ పనుల్లో జాప్యం జరుగుతుందని, అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృాఎద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డివిజన్లోని పలు కాలనీలలో మంచినీటి సమస్యలు రాకుండా వాటర్ వర్క్స్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అభివృాఎద్ధి పనులకు కావలసిన నిధులు తీసుకురావడానికి జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసి నిధులు తీసుకొస్తామని అధికారులు మాత్రం జాప్యం జరగకుండా పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన తెలుగు (తెలంగాణ )తీవి, మన పి. వి.

## పి. వి. జయంతి సందర్భంగా ఆల్వాల్ కాంగ్రెస్ ఘన నివాళి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : పాములపర్తి వేంకట నరసింహ రావు ఒక న్యాయవాది,భారత దేశానికి 9వ ప్రదాన మంత్రిగా 1991 నుండి 1996 దాక పని చేశాడు.ఇత ను బహుభాషావేత్త. రచయిత కూడ పీ.యమ్.పదవిని చేపట్టిన మోదటి దక్షణ భారత దేశస్తుడు, ఒకే ఒక తెలుగువాడు.భారత ఆర్ధిక వ్యవస్త లో విప్లవాత్మకమైన సస్కరణలకు బీజం వేసి ,కుంటుతున్న వ్యవస్తను తిరిగి పెట్టా లెక్కిచిన ఘనతను సొంత చేసుకున్న వ్యక్తి.అదే సమ యలో దేశ లౌకిక విధానమునకు సంబందించిన బాబ్రీ మసీదు కూల్చి వేత కూడ ఆయన ప్రదానమంత్రిగా ఉన్నప్పుడు జరిగింది.1957లో శాసన సభ్యుడిగా రాజకీయ జీవిత అరబిచిన పీ.వీ.మంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండ కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి పీ.యమ్.పదవిని చేపట్టాడు.కాంగ్రేస్ నేతృాఎత్వంలో తగిన సంఖ్యాబల లేని మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం పాటు నడిపించడ ఆయన ఘనకార్య.పీ.వీ. అనేక భాష లల్లో మాట్లాడగలిగే బహుభాషా కోవిదుడు అని అల్వాల్ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయన కు ఘనమైన నివాళులు హర్పిస్తు జోహార్లు తేలిపారు.ఈ కార్యక్రమ లో ఆర్. చంద్రశేకర్, షేక్ అఫ్సర్, సి.యల్.యాదగిరి, మోదలగు పాల్గోన్నారు.

# జర్నలిస్ట్ యాదగిరికి 'శ్రీ సైనీరు ముత్యాలమ్మ' దేవాలయ ప్రతినిధుల ఘన సన్మానం

## యాదగిరి సేవలను కొనియాడిన ఆలయ ప్రతినిధులు



చార్మినార్, మేజర్ న్యూస్; తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయుడబ్ల్యూజె బజెయు అనుబంధం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పాతబస్తీ అలియాబాద్ రాజన్నబాద్ శివాజీనగర్ నివాసి, సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరిని శుక్రవారం దూద్ బౌలి ఉందాబజార్ శ్రీ సైనీరు ముత్యాలమ్మ దేవాలయ ప్రతినిధి బృాఎందం ఘనంగా సన్మానించింది. ఆ ఆలయ చైర్మన్ దోలేటి ఆనంద్ గుప్తా, అధ్యక్షులు కట్టా వెంకటాచలం ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింహారావు ముదిరాజ్ (బబ్లూ)లు శివాజీనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అంచెలంచెలుగా టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగిన యాదగిరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దోలేటి ఆనంద్ గుప్తా, కట్టా వెంకటాచలం ముదిరాజ్ లు మాట్లాడుతూ గత నాల్గు దశబ్దాలుగా ఫ్రంట్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేస్తూ సామాజిక స్ఫూఎహ కలిగిన వ్యక్తి యాదగిరని కొనియాడారు. ఒకవైపు నమ్మిన కలానికి న్యాయం చేస్తూనే సమాజ హితం కోసం ఎన్నో సేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ఆయన సేవాస్ఫూర్తి నేటి తరం జర్నలిస్టులకు ఆదర్శనీయమన్నారు. జర్నలిస్టు నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారని గుర్తుఅభినందించారు. ఈ సందర్భంగా



చేపట్టి వాటికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (హెచ్‌యుజె) సంయుక్త కార్యదర్శి బి. భరతాచారి, కోశాధికారి కల్పగూరి శ్రావణ్ కుమార్, జి.విక్రం యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

డోరేటి ఆనంద్ గుప్తా, కట్టా వెంకటాచలం ముదిరాజు మాట్లాడుతూ గత నాల్గు దశబ్దాలుగా ఫ్రింట్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేస్తూ సామాజిక స్ఫూఎహ కలిగిన వ్యక్తి యాదగిరని కొనియాడారు. ఒకవైపు నమ్మిన కలానికి న్యాయం చేస్తూనే సమాజ హితం కోసం ఎన్నో సేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ఆయన సేవాస్ఫూర్తి నేటి తరం జర్నలిస్టులకు ఆదర్శనీయమన్నారు. జర్నలిస్టు నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పాతబస్తీలోని దేవాలయాల ఉన్నతికి విశేష కృాఎషి చేస్తున్నారన్నారు. భవిష్యత్లో మరిన్ని ఉన్నత పదవులు

## పెండ్లి పేరిట మైనర్ బాలికపై

# మెకానిక్ లైంగిక దాడి

**మొదటి పేజి తరువాయి :**

పోలీస్ స్టేషన్లో అదేరోజు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదైన విషయం తెలుసుకున్న అర్బాస్ కుటుంబ సభ్యుల ద్వారా బాలికను స్టేషన్లో అప్పగించాడు. తను మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో బాలికను అధికారులు భరోసా కేంద్రానికి తరలించి వాంగ్మూలం సేకరించారు. పెండ్లి చేసుకుంటానని చెప్పి గుల్బర్గాలో తనపై అత్యాచారం చేశాడని బాలిక తెలిపింది.ఈ వివరాలతో నిందితుడు పై ఫోక్సో మరియు అత్యాచారం కింద కేసు నమోదు చేశారు. నిందితుడు కోసం వెతుకుతున్న క్రమంలో ఈరోజు నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద అర్బాసును పట్టుకొని స్టేషన్కు తరలించారు. తదుపరి జరిగిన విచారణలో నిందితుడు తన తప్పును ఒప్పుకోగా అతడిని అరెస్టు చేశారు. జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నిందితుడిని కోర్టు ముందు హాజరు పరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసును చేదించిన ఎస్సై నరేష్ యాదవ్ మరియు ఇతర సిబ్బందిని ఏసీపి అభినందించారు.

# ఎమ్మెల్యే మర్రి మౌన దీక్ష

**మొదటి పేజి తరువాయి :**

నడిచే ఈ రోడ్డు కూడలి లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండన్నారు. గంటలకొద్ది ట్రాఫిక్ జామవడం వల్ల వాహన చోదకులు, పాదాచ్చారులు అనేక ఇబ్బందులను ఎదురుకుంటున్నారని వివరించారు. ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయాన్నారు. కూడలికి దగ్గరలో ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు సెంటర్ ఉండటం పరీక్ష నిర్వహిస్తున్న రోజున పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.ట్రాఫిక్ పోలీస్ అధికారులు,పట్టణ ప్రణాళికా విభాగం అధికారి రాజేందర్ తో కలసి ట్రాఫిక్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ ను అభివృాఎద్ధిపరచాలని అనుమతులు ఉన్నా అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్ల అమలు జరుగటం లేదని అన్నారు. నియోజక వర్గ అభివృాఎద్ధి విషయం లో ప్రభుత్వం, అదుకారులు సహకరించడం లేదని అందుకే మౌన దీక్ష చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, వి. ఎస్. రాజు, పవన్, కన్నా గౌడ్, రాజేందర్, యాదగిరి గౌడ్, సత్యనారాయణ, రాజు, గిరి, రాజేందర్ యాదవ్, సులోచన, షారద, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుండిగల్ ఆలయ భూమి బహిరంగ వేలం

దుండిగల్ గ్రామంలో సదరు దేవస్థానం నాకు సర్వే నంబర్ 91 లో గల ఓ.28గుంటల విస్తీర్ణం గల భూమి ని దేవాదాయ పర్యవేక్షణాధికారి డి. రవి కుమార్ గారి సమక్షంలో బహిరంగ వేలం వేయడం జరిగింది.శుక్రవారం నిర్వహించిన ఈ వేలం పాటలో దుదిగల్ కు చెందిన రవీందర్, ఆకుల నవీన్,ఎల్ నర్సింగ రావు గౌడ్,ఆల్వాల్ కు చెందిన బి. శివ రామ కృాఎష్ణ పాల్గొన్నారు.అట్టి భూమిని హెచ్చు పాఠాదారుడు దుండిగల్ కు చెందిన ఎల్. నర్సింగ రావు గౌడ్,సంవత్సరమునకు 12,100/-చొప్పున 3 సంవత్సరములు కౌలుకు పాటపాడు కోవడం జరిగింది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థపాక అధ్యక్షులు రాజ్ గోపాల్ సాయంచార్, కార్యనిర్వాహనాధికారి మఠం వీరేషం, ఆల్వాల్ జె. ఏ. సి.నాయకులు సురేందర్ రెడ్డి , జె. రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బండారు సుజాతాశేఖర్‌కు మలేషియా ' ఉగాది కీర్తిరత్న 'పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్ (ఎఫ్ఎన్‌సీఏ)నగరానికి చెందిన సుజాత బండారు (విద్యావేత్త ,సామాజిక సాంస్కృతిక సేవకురాలు)ఉగాది కీర్తిరత్న పురస్కారం ప్రకటించింది. నేడు జూన్ 29న మలేషియా కౌలాలంపూర్‌లో అందుకోనున్నారు. సాంస్కృతిక రంగంలో చేస్తున్న విశిష్టసేవలకు గాను ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని బండారు అందుకుంటున్నారు.తనకు ఈ పురస్కారం ప్రకటించినందుకు ఎన్ఆర్ఐ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డా.ఎంజేఆర్ వరప్రసాద్‌కు బండారు సుజాతా శేఖర్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. తన అభివృద్ధికి తన భర్త బుచ్చయ్యశేఖర్‌గుప్త(గ్రంథాలయ సంస్థల నాయకుడు) సహకారం ఎంతో ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేసారు.

# గన్ ఫౌండ్రీ డివిజన్ సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

- నూతన సీవరేజ్ పనులకు శంకుస్థాపన
- కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించాలి
- లో ప్రెజర్ వాటర్, డ్రైనేజ్ ఓవర్ ఫ్లో, డి సిల్టింగ్ సమస్యలు పరిష్కరించాలి
- జిఎం జాన్ షరీఫ్‌కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డివిజన్ లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలంటూ గన్ ఫౌండ్రి కార్పోరేటర్ డాక్టర్ సురేఖ, బిజెపి నాయకులు భీశ్వ ఓంప్రకాశ్ లు జలమండలి జిఎం జాన్ షరీఫ్ కు శుక్రవారం కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా నీటి సరఫరా లో ఉన్న లో ప్రెజర్తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రత్యేక బూస్టర్ల ఏర్పాటుతో ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. డ్రైనేజ్ ఓవర్ ఫ్లో, డిసిల్టింగ్ పై దృష్టి సారించాలని కోరారు. డిసిల్టింగ్ కారణంగా తాగునీరు కలుస్తామవుతుందన్న విషయాన్ని అధికారులు గుర్తించాలని కోరారు. రెగ్యులర్ డిసిల్టింగ్ తో తాగునీరు కలుషితం కాకుండా నివారించవచ్చునని తెలిపారు. అనంతరం ఇసామియా బజార్, రామ్ కోటి, నర్సరీబాగ్ ప్రాంతాలలో నూతన సీవరేజ్ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్లు వేణుగోపాల చారి, స్వామి, నాయకులు నిర్మల్ రాజ్, రాకేష్, నాగేశ్వర్, జ్ఞానేశ్వర్ ,విజయ్ సింగ్ ,టింకు, రేఖ, శ్యామ్, మల్లేష్, కావ్య ,హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్ డిగ్రీ




హైదరాబాద్, మేజర్ న్యూస్: రిషిహుడ్ యూనివర్సిటీ సహ కారంతో తన ఆన్ క్యాంపస్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ విజయవంతమైన తర్వాత.. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్టీ) పూణేలోని అజింక్యా డీవై పాటిల్ విశ్వ విద్యాలయం (ఏడీ వైపీయూ)తో భాగ స్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో భారత్‌లో మొట్టమొదటి కంప్యూ టర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్ డిగ్రీని అందిస్తుంది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఎన్ ఎస్ టీకి దరఖాస్తులు వస్తున్నాయి. తాజా భాగస్వామ్యంతో దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు అత్యుత్తమ సాంకేతిక విద్యను సులభంగా యాక్సెస్ చేయగలరు. ఈ కార్యక్రమం యూజీసీ, ఏఐసీటీఈ ఆమోదం పొందింది. అత్యున్నత నాణ్యత, భవిష్యత్తు సన్నద్ధమైన విద్యను నిర్ధారిస్తుంది.

ఈ సందర్భంగా న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి మాట్లాడుతూ ఎన్ ఎస్ టీ, రిషిహుడ్ విశ్వవిద్యాలయం విజయం మధ్య భారతదేశంలో మా ఉనికిని విస్తరించడానికి మమ్మల్ని ప్రేరేపించిందన్నారు. రేపటి టెక్ లీడర్‌లను రూపొందించడానికి విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే మా ఉమ్మడి లక్ష్యం కోసం కలిశామన్నారు. నిజ జీవితంలో సవాళ్లను అధిగమించే నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఎన్ ఎస్ టీ ఫ్లాగ్‌షిప్ బ్యాచ్ విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే గొప్ప ప్రపంచ గుర్తింపును సాధించారన్నారు.

మా విద్యార్థులు ఐసీపీసీ అర్హత సాధించారన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకమైన కోడింగ్ పోటీ అన్నారు. గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్ 2024 ద్వారా ?1.25 లక్షల విలువైన ఇంటర్న్‌షిప్‌ని పొందిన మొదటి సంవత్సరం విద్యార్థి మెహక్ ఉన్నారన్నారు. 73 దేశాల నుంచి ఎంపిక చేయబడిన 1220 మంది కంట్రిబ్యూటర్‌లలో మెహక్ ఒకరన్నారు. ఇది మన నైపుణ్యం, సామర్థ్యానికి నిదర్శనమన్నారు.

పాఠ్య ప్రణాళిక పరిశ్రమకు సిద్ధంగా ఉందని, ఎంఐటీ, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రసిద్ధ సంస్థల నుంచి అధ్యాపకులు, ప్రముఖ ఎంఏఏఎన్జీ కంపెనీల నుంచి అనుభవజ్ఞులైన నిపుణులు రూపొందించారన్నారు. కోర్సు కచ్చితమైన క్యూరేటెడ్ పాఠ్యాంశాలు వ్యక్తులు విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, టెక్ పరిశ్రమలో విజయాన్ని నిర్ధారించే వేగవంతమైన టెక్ మొదటి వాతావరణంలో వృద్ధి చెందడానికి రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ అభ్యాస అనుభవాన్ని, కెరీర్ ఫలితాలను నిర్ధారిస్తూ.. ఈ సహకారం ఉత్తమ విద్య, అవకాశాలను అందిస్తుందన్నారు. పరిశ్రమ నిపుణులు, వ్యవస్థాపకులు, భవిష్యత్ నాయకులను శక్తివంతం చేయడానికి సహకార అభ్యాసం, జ్ఞాన మార్పిడి, నైపుణ్యాభివృద్ధి కోసం ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యమన్నారు. విద్యా రంగంలో దశాబ్దాల వారసత్వంతో నూతన ఆవిష్కరణలకు, సహకారాన్ని పెంపొందించడానికి, స్థిరమైన ప్రభావాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. విభిన్నమైన విద్యార్థులతో ఎన్ ఎస్ టీ క్యాంపస్ సమృద్ధిగా ఉందన్నారు. ఇది విద్యార్థులకు కొత్త మార్గాలను అన్వేషించడానికి, గ్లోబల్ ఎక్స్‌పోజర్‌తో సంపూర్ణంగా నేర్చుకోవడానికి అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. క్యాంపస్‌లోని విద్యార్థులు తమ స్టార్టప్ ఆలోచనలను నేరుగా వెంచర్ క్యాపిటలిస్ట్‌లకు అందించవచ్చన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోటి స్టార్టప్ ఫండ్ అదనపు ప్రయోజనంతో నిధులను సేకరించే అవకాశాన్ని కూడా పొందవచ్చని తెలిపారు.

## నేటి ఆప్ పార్టీ నిరసన దీక్షను జయప్రదం చేయండి

- బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు ఆప్ నేతల నిరసన
- తెలంగాణ రాష్ట్ర ఆప్ పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సీఎం కేజ్రీవాల్ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు నేడు నాంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం ముందు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఆప్ పార్టీ తెలంగాణ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయం నుంచి తాను విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం అన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన ఆ మరుసటి రోజే ఈడీ, హైకోర్టుకు చేరుకుని కేజ్రీవాల్ బెయిల్‌పై స్టే తీసుకుందన్నారు. రెండేళ్లుగా గాఢనిద్ర నుంచి మేల్కొన్న సీబీఐ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడంతో ఈ కేసులో బెయిల్‌పై నిషేధం హైకోర్టు ఎత్తివేయనుంది.

సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను గత రెండేళ్ల వరకు మద్యం కేసులో సిబిఐ నిందితుడిగా చేర్చలేదు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టు నుండి బెయిల్ పొందబోతున్నారని బిజెపి భావించినప్పుడు, అది సిబిఐని ముందుకు తెచ్చిందని చెప్పారు. వారి ఉద్దేశ్యం కేసును విచారించడం కాదనీ, వారికి చట్టంతో సంబంధం లేదనీ వెల్లడించారు. ఎలాగైనా అరవింద్ కేజ్రీవాల్‌ను జైల్లో ఉంచాలని, ఎన్నికలకు దూరంగా ఉంచాలని, ఆమ్ ఆద్మీ పార్టీని రద్దు చేయాలని బీజేపీ కోరుకుంటుందని అన్నారు. అందుకే బీజేపీ తన రాజకీయ లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందనీ ధ్వజమెత్తారు.అంతకుముందు, 2023 ఏప్రిల్ 16న మొదటిసారిగా సాక్షిగా కేజ్రీవాల్‌ను సీబీఐ విచారణకు పిలిచింది. అప్పుడు ఆయన్ను ముద్దాయిని చేయలేదు, 14 నెలలుగా కేజ్రీవాల్‌ను నిందితుడిగా చేయాలని సీబీఐకి గుర్తులేదా? చాలా కాలం తర్వాత ఇప్పుడు హఠాత్తుగా మేల్కొన్న సీబీఐ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్‌పై హైకోర్టు స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేయనున్న నేపథ్యంలో సీబీఐ ఈ చర్య తీసుకుంది. సీబీఐ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. కేజ్రీవాల్‌ను ఎలాగైనా జైల్లో ఉంచాలని బీజేపీ కోరుకుంటోంది, తద్వారా ఎన్నికలకు దూరంగా ఉండి ఆప్ పార్టీ నాశనం అవుతుందని బిజెపి కలలు కంటుంది కాని అవి కలలు గానే మిగిలిపోతాయినీ దిడ్డి సుధాకర్ బిజెపి అగ్ర నాయకులను హెచ్చరించారు.

## గ్రామదేవత పునః ప్రతిష్టాపన మహోత్సవానికి కె.యం.ప్రతాప్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్, మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జులై 26న, 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్ లో జరగబోయే శ్రీ బొడ్రాయి (నాభి శిల) గ్రామదేవత పున ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా విచ్చేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని బొడ్రాయి (నాభిశిల) పున ప్రతిష్ట మహోత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ నగర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బ్రహ్మానంద చారి, బీ బ్లాక్ అధ్యక్షులు పిల్లి ఆంజనేయులు, దారా ముఖేష్, రవీందర్ రెడ్డి, సంతోష్ అప్పా రెడ్డి, పాపిరెడ్డి, దేవయ్య, రాములు, నరేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీ బ్లాక్ నెంబర్ 198 లో నివసించే సముద్రాల శ్రీనివాసరావు(57) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. యాకుబ్, అలీ, మోహన్ తదితరులు ఉన్నారు.

### మ్యాక్స్ ఫ్యాషన్‌లో అదిరిపోయే మాన్యా సేల్ ప్రారంభం

## అదిరిపోయే ఆఫర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మ్యాక్స్ ఫ్యాషన్ అదిరిపోయే మాన్యా సెల్ ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యాషన్ ప్రియుల కోసం మ్యాక్స్ మాన్యా సెల్ రూ. 399 లోపే అందరికీ అందు బాటులోకి వచ్చింది. మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని, అద్భుతమైన ఆఫర్ లను మీకోసం అందిస్తుంది. మ్యాక్స్ మాన్యా సెల్ రూ.399 కంటే తక్కువ ధరకే అన్ని మ్యాక్స్ షోరూమ్స్ లో అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు మ్యాక్స్ తన ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. స్టైలిస్ట్ ఫ్యాషన్ ను ఎంతగానో ఇష్టపడేవారు ఈ మ్యాక్స్ మాన్యా సెల్ ఆఫర్స్ తో థ్రిల్‌ను అనుభవించండి. మీరు ఈరోజు నుంచే మ్యాక్స్ ఫ్యాషన్స్ లో రూ.399 లోపే లభించే అద్భుతమైన కలెక్షన్లను మిస్ అవ్వకండి. మ్యాక్స్ ఫ్యాషన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా మ్యాక్స్ ప్రవేశపెట్టే ఉత్పత్తులకు, బ్రాండెడ్ క్లాతింగ్ కు డిమాండ్ మాములుగా ఉండదు. అందుకే మ్యాక్స్ సంస్థ తన వినియోగదారులు, ఫ్యాషన్ ప్రియులకోసం ఇప్పుడు అతి తక్కువ ధరలో అదిరిపోయే కలెక్షన్లు మీ ముందుకు తెచ్చింది. మీరు ఈరోజే మ్యాక్స్ ఫ్యాషన్ స్టోర్స్ ను సందర్శించి, మాన్యా సెల్ అందుబాటులో ఉన్న స్టైలిష్ కలెక్షన్లను మీ ఇంటికిమ్యాక్స్ తీసుకుని వెళ్లండి. ఇప్పుడే త్వరపడండి.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. MM COURT, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 432 OF 2024

Between:
1. A. Vijayalaxmi, 2. A.L.Rajashekhar Reddy, 3. Annam Laxman Reddy ...Plaintiffs
and
The Tahsildar, hayathnagar Mandal & others ...Defendants

To,
All Concerned

Notice

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Annam Laxma Reddy, who died intestate on 19-12-2021, due to ill-health by leaving behind the plaintiffs as his legal heirs against you and another and the above suit is pending before the Hon'ble junior civil judge, Ranga Reddy Dist at: Hayathnagar and the above suit is posted on 17-07-2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble court on 17-07-2024 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

suit schedule property

All that piece and parcel of the Land bearing plot no. 41, admeasuring 267 sq.yds or 223.24 sq.mts in sy.no. 7 part, situated at sahebnagar Municipality, Ranga Reddy Registration district & Z.P.P., Hyderabad East Registration Sub-District and bounded on: North:Plot No. 28, South: 30' Feet wide Road, East: Plot No. 42, West: Plot No. 40

(By order of the court)
Adla Bharath Reddy, CH.Ganesh, Advocates
H.No.1-8-732/16, 1st Floor, Bhagyanagar Jr. College, Building, Vegetable Market, Nallakunta, Hyderabad.

## మంత్ర ముగ్ధం 'మన్యం వీరుడి' నృత్య రూపకం - ఆద్యంతం ప్రేక్షకులను కట్టి పడేసిన ప్రదర్శన





హైదరాబాద్, 28 జూన్ 2024: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులలో మహోన్నత వ్యక్తి. ఆ మహనీయుడి జీవిత కథను ప్రఖ్యాత నర్తకి, పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించిన నృత్యరూపకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నృత్య రూపకాన్ని 'శతాబ్ది, వార్షికోత్సవ వేడుకలలో' భాగంగా డ్యాన్స్ థియేటర్ ప్రొడక్షన్ నిర్మాణంలో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనుల్ మధ్య అద్భుత ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. భారతదేశ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో 'మన్యం వీరుడు – అల్లూరి సీతారామరాజు' ఒకరు. ఆ మహోన్నత వ్యక్తి ధైర్యసాహసాలు,స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని, భరత మాత పట్ల సాటిలేని ప్రేమను సజీవంగా తీసుకువచ్చే ఒక ప్రయత్నమే ఇది. ఈ సందర్భంగా ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ వుట్టుకతో తమిళుడిని, కానీ ఆత్మతో తెలుగు వాడినని అన్నారు. తెలుగు వాగ్గేయకారులు త్యాగరాజు, భక్త రామదాసు, అన్నమయ్య, ఆధునిక కవులు దేవులపల్లి కృష్ణ శాస్త్రి, రాయపలు సుబ్బారావు, వేంకట పార్వతీశం కవులు తదితరుల స్ఫూర్తితో నా కొరియోగ్రఫీలు ఎన్నో ఉన్నాయన్నారు. తాజాగా స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామ రాజు కథను మీ ముందుకు తెచ్చానన్నారు. శంకరానంద కళాక్షేత్ర బృందంలోని 21 మంది నృత్యకారులు, అతిథి కళాకారులు మిథున్ శ్యామ్, సురేందర్ నాథ్,హైదరాబాద్, బెంగుళూరుకు చెందిన యువ నృత్యకారులతో అద్భుతమైన నృత్య నిర్మాణంలో సీతారామరాజు ఉత్తేజకరమైన దేశభక్తిని సజీవంగా తీసుకువచ్చామన్నారు. మార్షల్ ఆర్ట్స్, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో కూడిన అద్భుతమైన కొరియోగ్రఫీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 45 నిమిషాల ఈ ప్రదర్శనలో ముగింపులో స్టాండింగ్ ఓవేషన్ ప్రేక్షకులను ఎంతగా మంత్ర ముగ్ధలను చేసిందో అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్య సమరయోధుల కథలను యువతకు చేరవేయాలంటే ఇలాంటి నృత్య ప్రదర్శనల అవసరం ఎంతో ఉంది. ప్రఖ్యాత నర్తకి పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ నృత్యరూపకం విలక్షణమైనది. శ్వేతా ప్రసాద్, ఐవీ రేణుకాప్రసాద్ అందించిన సంగీతం ఆకట్టుకుంది. వెంకట్ గాడేపల్లి తెలుగు కవిత్వం, జయంత్ ద్వారకానాథ్ ఆంగ్ల కథనం, సూర్యారావు లైట్లు, గుంజన్ అష్టపుత్రే డిజిటల్ డిజైన్ అద్భుతంగా కుదిరాయి. బెంగుళూరుకు చెందిన భరతనాట్య నర్తకుడు మిథున్ శ్యామ్, అల్లూరి సీతారామరాజుగా, కూచిపూడి నృత్యకారుడు సురేందర్ నాథ్ బ్రిటిష్ కెప్టెన్‌గా తమ పాత్రలలో జీవించారు. 'మన్యం వీరుడు– అల్లూరి సీతారామరాజు ఈ కథను పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తప్పక చూడాలని అతిథులు డాక్టర్ మమ్మిడి హరికృష్ణ,రమా భరద్వాజ తదితరులు కోరారు. డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ గురించి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి, పండితులు, వక్త, రచయిత. పద్మశ్రీ, ఎస్ఎన్ఏ అవార్డుతో జాతీయ అవార్డు పొందిన కళాకారులు, శంకరానంద కళాక్షేత్రానికి ఆర్టిస్టిక్ డైరెక్టర్. శాస్త్రీయ నృత్య రంగానికి ఆమె చేసిన కృషికి, ఆనంద్ కు 2007లో 'పద్మశ్రీ', 2009లో భరతనాట్యానికి సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. ఆనంద్ అత్యాధునిక డిజిటల్ ప్రొడక్ట్ కుట్టి కహానీ.. పిల్లల కోసం ఇండిక్ కథనాలను అందించే వీడియో ఈ బుక్, భారత ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిని ఆకర్షించింది. ఆయన జూన్ 18, 2023న తన మన్ కీ బాత్‌లో దీని గురించి ప్రస్తావించారు.

## ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాట్లు పరిశీలించిన శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించతలపెట్టిన ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాట్లను సేవా సమితి ప్రతినిధులు బోధనం పరాంకుశం అధ్యక్షతన సభ్యులు శుక్రవారం పరిశీలించారు. గత నవంబర్‌లో జరిగిన తొలి ఉచిత పరిచయవేదిక 5 వందల మంది కమ్యూనిటీ చాత్తాద వైష్ణవులు పాల్గొని విజయవంతం చేయడం స్ఫూర్తియకమని, సమీక్షలో రెండవ కార్యక్రమంలో పాల్గొననున్న వారి వివరాలు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఇతర రాష్ట్రాల కమ్యూనిటీ పెద్దల ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం ఈ కార్యక్రమానికి సుధూర ప్రాంతాల నుండి సుమారు 6 వందల మంది వివాహం కావాల్సిన యువతీ యువకులు వారి కుటుంబ సభ్యులతో పాల్గొననున్నారని ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు తెలిపారు. వేదిక ద్వారా వ్యక్తిగతంగా ఉభయుల వారి వారి పరిచయం, విద్యార్హతలు, ఉద్యోగ వివరాలు వారి వారి అభిరుచును తెలియజేస్తారు. ఈ ప్రక్రియలో అబ్బాయిలు అమ్మాయిలను చూసుకోవడం ద్వారా ఒకరినొకరు నచ్చిన వారి కుటుంబ పెద్దలు మాట్లాడుకోవడానికి జాతకాలు చూపించుకునే సౌకర్యం కల్పించడంతో పాటు కార్యక్రమంలో పాల్గొనే వారందరికి బోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని సేవా సమితి సభ్యులు తెలిపారు. సేవా సమితి ప్రణాళికలో భాగంగా ఏడాదిలో రెండు సార్లు ఈ ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి వివిధ ఉప కమిటీల బాధ్యులు బాధ్యతతో ఎక్కడా ఎవరికి ఎలాంటి అసౌకర్యం లేకుండా కార్యాచరణ చేపట్టాలని ఈ సందర్భంగా సభ్యులు తీర్మాణించారు. ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి అవివాహితుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అయ్యే వ్యయభారాన్ని సేవా సమితి సభ్యులు చెల్లించే సభ్యత్వ రుసుము ద్వారానే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సేవా సమితి గౌరవాధ్యక్షులు పరాంకుశం లక్ష్మణస్వామి, అధ్యక్షుడు బోధనం పరాంకుశం, కార్యదర్శి తిరునగరి నరిసింహం కోశాధికారి పట్లూరి వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి దాశరథి వెంకటరమణ, నిర్వహణ కార్యదర్శి రేబల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణలో సర్కారు బడులను కార్పొరేట్ ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని. ఇందులో భాగంగా వేసవి సెలవుల్లో నే సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గోపినగర్ లోని ప్రభత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విద్యార్థులు ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతి పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, జన చైతన్య అధ్యక్షులు నర్సింహా, పాండు, పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగ రెడ్డి, శోభారాణి, స్పందన, హేమబిందు, సుజాత తదితరులు పాల్గొన్నారు

# నవక్రాంతి...'చింతామణి!'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నవ క్రాంతి కల్చరల్‌అసోసియేషన్ వ్యవస్థాపకులు యం. అర్జున్‌రావు (నంది అవార్డు గ్రహీత)ఆధ్వర్యంలో సంస్థ 26వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఎఫ్‌డీసీ(ఫిలిం డెవలప్‌మెంట్ ) సౌజన్యంతో వెంకటేశ్వరస్వామి దేవస్థానం కేపీహెచ్‌బీ కాలనీలో ఈ సందర్భంగా 'చింతామణి'(పద్యనాటకం–రచనః కాళ్ళకూరి నారాయణరావు,దర్శకత్వం– యం. అర్జున్‌రావు) ప్రదర్శించారు. ఏపీ సంగీత నాటక అకాడమీ మాజీ ఛైర్మెన్ గుమ్మడి గోపాలకృష్ణ, మందడి శ్రీనివాసరావు సభాధ్యక్షత వహించారు. పి.రామరాజు దేవస్థానం అధ్యక్షులు, గొట్టిముక్కల వెంగళరావు,డా. తడికమళ్ళరామచంద్రరావు,తన్నీరు ఏడుకొండ లు14మంది ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. యం.అర్జున్ కృషిని రంగస్థలంపై ఉన్న పట్టుదల , కృషిని అభినందించారు. నటీనటుల ప్రతిభను ప్రశంసించారు. తాటికొండ నరసింహారావు(నటుడు, రచయిత, దర్శకులు), యు. రామ్‌మోహ న్‌రావు(యువనటుడు0, అశ్విని(నరసరావుపేట)–వీరిని వార్షికోత్సవ సందర్భం గా ఘనంగా సత్కరించారు. నంది అవార్డు గ్రహీత యం.అర్జున్‌రావు, టి.బాబు రాజు, యం.శ్రీనివాస్,డి.జయరాం, దేవరకొండశ్రీ నివాసాచారి, ఎం.అశ్విని, రజనీ శ్రీకళ,శాంతిస–నటీనట వర్గం.కే.వినయకరాజు సంగీతం, యం.ప్రసాద్ డోలక్, డి.రమేశ్ కిలార్‌నట్,బి.పరమేశ్వర్ ఆహార్యం ,నాగు లైటింగ్ అందించారు. శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానకమిటీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## అన్ని హంగులతో స్మశాన వాటికలు అభివృద్ధి చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ స్మశానవాటికలో నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్థానికులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,నందు,విక్రమ్,యాదయ్య గౌడ్,వినోద్ యాదవ్,చంద్రకాంత్,మురళి,నర్సింహ,ఆంజనేయులు సాగర్,చెన్నయ్య, సుమన్,శివ,రాము,సురేష్,బాలరాజు,శివరాం,రవి తదితరులు పాల్గొన్నారు.

## దౌత్యం, వైవిధ్యం, చర్చల వేడుకగా నిలిచిన మిస్మూన్24



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మేరు ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క ప్రతిష్టాత్మకమైన మోడల్ యునైటెడ్ నేషన్స్ – ' మిస్మూన్24' జూన్ 28, 2024న ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ చర్చ కార్యక్రమం లో ఐక్యరాజ్యసమితి సమావేశాన్ని అనుకరిస్తూ 40కి పైగా పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు విభిన్న దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పలు అంశాలు చర్చించారు. ప్రపంచ సహకారం అత్యంత ముఖ్యమైన కాలంలో, మిస్మూన్24 కమిటీలలో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక మండలి , నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా కమిటీ), ప్రపంచ ఆరోగ్య సంస్థ , నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్, క్రైసిస్ కోఆర్డినేషన్ కమిటీ వంటివి కీలకముగా వ్యవహరిస్తున్నాయి. మిస్మూన్24 ప్రారంభ వేడుక ప్రిన్సిపాల్ యొక్క స్ఫూర్తిదాయకమైన పిలుపుతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్, గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ సాధారణత కోసం ఎప్పుడూ రాజీపడకండి అని అన్నారు. అతని మాటలు చరిత్ర అంతటా గొప్ప దౌత్యవేత్తల స్ఫూర్తిని ప్రతిధ్వనించాయి.

# బీసీలను మోసం చేస్తున్న ప్రధాన పార్టీలకు బుద్ధి చెబుతాం

**▶▶ జులై 15 నుంచి ఓటు నిరాకరణ ఉద్యమం ▶▶ జిల్లాల్లో సభలు, సమావేశాల నిర్వహణ ▶▶ సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ▶▶ బీసీ ముఖ్యమంత్రి సాధనే ధ్యేయంగా పోరాడుతాం ▶▶ నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని వెల్లడి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్న ప్రధాన పార్టీలకు బుద్ధి చెప్పేందుకు నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ( ఎన్ పి జె ఎఫ్ ) సిద్ధంగా ఉన్నదని చైర్మన్ నారగోని హెచ్చరించారు. జూలై 15 నుంచి నుంచి ఓటు నిరాకరణ ఉద్యమం ద్వారా జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి బీసీ వర్గాలను చైతన్య పరుస్తామని వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్లు ఎం సూర్యనారాయణ సలీం భాషా లతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండగా నాలుగు నుంచి ఐదు మంది రెడ్డి వర్గానికి చెందిన మంత్రులు ఎందుకని ప్రశ్నించారు. రాహుల్ ,సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని దేశవ్యాప్త మీటింగులలో చెబుతున్నారని అన్నారు. కానీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కొరబడిందని ఆవేదన చెందారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. 93 శాతం ఉన్న బలహీన వర్గాలకు అసెంబ్లీ, పాలనలో ప్రాతినిధ్యం కరువైందని వాపోయారు. రాష్ట్రాన్ని 75 ఏండ్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లే పాలించాయని, ఇందులో రెడ్డి, వెలమ వర్గాలకు మాత్రమే ప్రాతినిధ్యం లభించిందని అన్నారు. ముదిరాజ్, రజకులు, ముస్లింలు, నాయిబ్రాహ్మణుల వంటి కులాలకు రాజ్యాధికారంలో వాటా లేకుండా ప్రధాన పార్టీలు చేస్తున్నాయని అక్రోషించారు. పటేల్, దొరలు మాత్రమే రాష్ట్రాన్ని పాలించాలా అని ప్రశ్నించారు. తాము ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఎన్ పి జేఎఫ్ ద్వారా ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ మార్పు అవసరమని, ఒక్కసారైనా బహుజనులు రాష్ట్రాన్ని పాలించాలని ఆకాంక్షించారు. ఎన్పీజేఎఫ్ కొత్త రాజకీయ పార్టీగా అవతరిస్తుందని వెల్లడించారు. వచ్చే జూలై 15 నుంచి జిల్లాల్లో, సభలు సమావేశాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికార సాధన దిశగా చైతన్య పరుస్తామని నారగోని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కన్వీనర్లు నరసయ్య, లక్ష్మణ్, వెంకటస్వామి, బాలాజీ నాయక్ ,పాల్ ,కోర్ కమిటీ సభ్యులు రేణుక ,మోహన్ రాజ్ మహేశ్వర రావు ,అశోక్, శంకర్, మీనా, ఫాతిమా, రూప పాల్గొన్నారు.

## మాజీ ఎమ్ఎల్సి రాంచందర్ రావును మర్యాద పూర్వకంగా కాలసిన మాచర్ల శ్రీనివాస్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 133, మచ్చబోల్లారం డివిజన్ కు సంబందించిన బీజేపీ నాయకులు మాచేరాల శ్రీనివాస్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓ. బి. సి. ఉపాధ్యక్షునిగా నియమితులైన సందర్బన్ని పురస్కరించుకొని మల్కాజ్గిరి మాజీ ఎమ్. ఎల్. సి., రాంచందర్ రావు ను శుక్రవారం ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను షాలువాతో సత్కరించారీ తదితరులు పాల్గొన్నారు. చి, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ ప్రకాష్, కరుణ శ్రీ, గోపి, అనురాధ, ఉగండా, దయాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాఘవేంద్ర చారీ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుభాషా కోవిదుడు పీవీ ఎందరికో ఆదర్శం

**▶▶ ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దిన జ్ఞాని ▶▶ పరిపాలనా దీక్షతో ఆయనకే సొంతం ▶▶ కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు అమోఘమైన తెలివితేటలకు నిదర్శనమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కె పి హెచ్ బి కాలనీలో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఉద్ధరించి, దేశం ఈ నాడు ఇంత గొప్ప ఆర్థికశక్తిగా వెలుగొందడానికి పునాదులు వేసిన అపర చాణుక్యుడు అని కొనియాడారు. ఇహలోక బంధాలన్నీ వదిలేసి, కుర్తాలం పీఠాధిపతిగా వెళ్దామని సిద్ధపడుతున్న తరుణంలో దేశమాత పిలుపు వచ్చిందన్నారు.ఎంత మందో అధికార పీఠం కోసం అర్రులు చాస్తున్న వేళ, తనొచ్చి ప్రధాన పదవి పీఠాన్ని అధిష్ఠించారని అన్నారు. ఒక మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ళ పాటు విజయవంతంగా నడపడంలో అనేక సవాళ్ళు, ఆటుపోట్లు, అపనిందలు ఎదుర్కున్నారని గుర్తు చేశారు. పదవిలో ఉండగానే, కోర్టు ఖర్చు కోసం, ఇల్లు కూడా అమ్ముకున్న స్థిత ప్రజ్ఞుడని కొనియాడారు.పీవీ నరసింహారావు లాంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, బి సంజీవరావు, మేకల మైకల్, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, మాజీ వార్డు సభ్యురాలు మనీ అమ్మ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ఫణీంద్ర కుమార్ ,బాబ్జి కుమార్, నాగ మల్లేశ్వరరావు లుంగీ రాజు ,రాజు ముదిరాజు, శేషగిరిరావు, సూరిబాబు, కొమ్ము బాబు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రధాని పదవి చేపట్టిన తొలి దక్షిణాత్యుడు, తెలంగాణ ముద్దు బిడ్డ బహుభాషా కొవిందుడు, రచయిత, భారత రత్న భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పాములపర్తి వేంకట నరసింహారావు జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ గొప్ప దార్శనికుడు అని ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పివి నర్సింహారావు అని అన్నారు. శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని అన్నారు. ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శర్మ, కాశినాథ్ యాదవ్ ,పోతుల రాజేందర్, చంద్రమోహన్ సాగర్, రాము, మల్లయ్య, రజినీకాంత్, శివ సాగర్, రవి, జగన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో ధర్నా**





సిటీ బ్యూరో ,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటర్ బోర్డ్ నిబంధనలను ఉల్లంగిస్తూ, అక్రమంగా నడిపిస్తున్న ,కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆరోపించింది. ఇంటర్ మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న రంగారెడ్డి జిల్లా పరిధిలోని మాదాపూర్ ,హయత్ నగర్,ఎల్బీ నగర్, జూబ్లీహిల్స్ లోని శ్రీ చైతన్య, నారాయణ, రిసోనెన్స్, వశిష్ట కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, కేవలం నోటీసులతో సరిపెడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారుల తీరును నిరసిస్తూ బషీర్ బాగ్ లోని జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో శుక్రవారం ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారి (డీఐఈఓ) శ్రీదేవి ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా నడుస్తున్న కళాశాలలను మూసివేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, ధనార్జనే ధ్యేయంగా కేవలం కాసుల కక్కుర్తితో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ ఇంటర్ బోర్డ్ నిబంధనలు ఉల్లంఘించి అనధికారకంగా శ్రీచైతన్య జూనియర్ కళాశాలను నడిపిస్తూ విద్యార్థులను మోసం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. శ్రీచైతన్య కళాశాల కేవలం మార్కులు, ర్యాంక్ ల పేరిట విద్యార్థులను ఆట వస్తువులుగా మార్చి, మానసిక పునరుత్తేజానికి అవకాశం ఇవ్వకుండా ప్రశాంతత ను దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.వాస్తవానికి కార్పొరేట్ కళాశాలలో లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రధానంగా హాస్టల్ కు జీఎచ్ఎంసి అనుమతులు లేకున్నా నిర్లక్ష్యంగా అమ్మాయిలకు,అబ్బాయిలకు తరగతులు ఒకే రూమ్ లో ఏర్పాటు చేశారని తెలిపారు. సరైన మరుగుదొడ్లు లేవని, నాణ్యత లేని ఆహార పదార్థాలను విద్యార్థులకుఇస్తున్నారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ఆయా కళాశాలల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతు న్నారనే సందేహాలు తమకు వస్తున్నాయని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా నడుస్తున్న జూనియర్ కళాశాల లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్,అనిల్ కుమార్, బాలు,వంశీ పాల్గొన్నారు.



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి తో కలిసి జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో నువా బ్రాండెడ్ కలెక్షన్




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో నువా బ్రాండెడ్ కలెక్షన్ ( విశిష్ట ఆభరణాల ప్రదర్శన) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షో రూమ్ నిర్వాహకులు మాట్లాడుతూ చందానగర్ మల్ బార్ షావులో ఈ విశిష్ట ఆభరణాల ప్రదర్శనను పసిడి ప్రియుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు,జాతిరత్నాభరణాలను ఉంచనున్నట్లు చెప్పారు. అద్వితీయమైన కళానైపుణ్యతతో ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో మైన్ ధృవీకరించిన వజ్రాభరణాలు, వివాహాది శుభకార్యాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగి ఉండి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్ బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# గీతమ్‌లో విజయవంతంగా ముగిసిన కార్యశాల

## ఎఫ్జీఏలు, వాటి సామర్థ్యాలపై అవగాహన, 40 మందికి సర్టిఫికెట్ల ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : 'ఎఫ్ జీఏ లు, వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం'అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం జూన్ 27-28 తేదీలలో (గురు-శుక్రవారాలలో)నిర్వహించిన రెండు రోజుల ప్రయోగాత్మక కార్యశాల విజయవంతంగా ముగిసింది. ఫీల్డ్-ప్రోగ్రామబుల్ గేట్ అరేస్ (ఎఫ్ జీఏ పై అధ్యాప కులు, పరిశోధకులకు సమగ్ర అవగాహన కల్పించడానికి, ఈ కార్యశాలలో ఎఫ్ జీఏ ఆర్కిటెక్చర్, డిజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నికల్ పై దృష్టి సారించే సిద్ధాంతిక సెషన్ లో పాటు ప్రాక్టికల్ ల్యాబ్ లను నిర్వహించారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంటెడెడ్ సిస్టమ్స్, కృత్రిము మేథతో సహా వివిధ రంగాలలో ఎఫ్ పీజీఏల బహుముఖ: అనువర్తనాలను అన్వేషించేలా ఇందులో పాల్గొన్న సదస్సులను ప్రోత్సహించారు. వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్ ఎల్ టెక్నాలజీస్ అప్లికేషన్ ఇంజనీర్ జి. వేణుమాధవ్, బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్ కె.వినోద్ కూమార్లు మార్గనిర్దేశనం చేశారు. సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఫ్ జీఏ సామర్థ్యాన్ని వారు ప్రదర్శించారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న దాదావు 40 మంది అధ్యాపకులు, పరిశోధక- సీజ్ విద్యార్థులకు, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి అతిథులను స్వాగతించి, సదస్యులకు పరిచయం చేయగా, కార్యశాల నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల వందన సమర్పణ చేశారు.

# మానసిక ఒత్తిడి కలిగించే పాఠ్యపుస్తకాల విద్యాబోధన నిలిపి వేయండి

## కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి వనస్థలిపురం నాగార్జున కాలనీలోని భవిష్య మోడల్ స్కూల్‌లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు స్టేట్ బోర్డు అనుమతికి విరుద్ధంగా ఐ.ఐ.టి పేరుతో సొంతంగా డిజైన్ చేసిన టెస్ట్ బుక్స్ విక్రయాన్ని నిలిపి వేయాలని కార్పోరేట్ విద్యా నియంత్ర ణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. విద్యార్థుల స్తాయికి మిచ్చి ఐఐటి పేరుతో విద్యాభ్యాసం చేస్తు విద్యార్థులు మానసిక వత్తిడికి గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున కాలనీలోని భవిష్య స్కూల్‌లో పెద్ద ఎత్తున పాఠ్య పుస్తకాలు నిల్వచేసి విక్రయిస్తున్నారని విద్యా శాఖ ఉన్నతాధికారులకు కార్పోరేటర్ విద్యానియంత్రణ జెఎసి ఫిర్యాదు మేరకు సదరు పాఠశాలకు విచ్చేసిన సిఆర్ ర్పి రమేష్ స్టడీ మెటీరియల్ చేసి పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావుకు ఒత్తిడి కలిగించే పాఠ్య పుస్తకాల బోధన నిలుపుదల చేయాలని సూచిస్తు నోటీస్ అందజేశారు. పాఠశాలలో మానసిక నిపుణులు, విద్యా నిపుణులు రూపొందించన పాఠ్య పుస్తకాలు బోధించకుండా విద్యార్థుల స్వేచ్చకు భంగం కలిగించడం సరైనది కాదని హెచ్చరించారు.



వయస్సు, ఎత్తు, శారీరక బరువుకు మించి మోత బరువు పుస్తకాలతో విద్యార్థులు వెన్నుపూస సంబంధత అర్థో సమస్యలకు గురవుతున్నారన్నారు. భవిష్య మోడల్ పాఠశాల స్టేట్ బోర్డు అనుమతితో నడపబడుతుందని, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యఅందించాలని చట్టాలు స్పష్టంగా చెప్తున్నా ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ఎస్సీ,ఈ.ఆర్టీ రూపొందించిన ప్రభుత్వ పాఠ్య పుస్తకాలతో మాత్రమే విద్యాబోధన చేయాలని కార్పోరేట్ విద్యానియంత్రణ జె.ఎ.సి ప్రతినిధులు చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు లీగల్ అడ్వైజర్ యోగేష్ యాదవ్, టీఆర్ఎస్వి నాయకులు సాయికుమార్‌సూర్యవంశీ, నందిగామ వెంకటేశ్వర్లు పాల్గొని సత్వరమే ఐఐటి సిలబస్ నిలుపుదల చేయకపోతె తల్లిదండ్రులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పుస్తకాలు సీజ్ చేసే వరకు పోరాడుతామని తెలిపారు.

# ఘనంగా కౌలె జగన్నాథం పుట్టిన రోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, విశ్వకర్మనాయకులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లోని జగన్నాదం నివాసానికి జగన్నాదం అభిమానులు, మిత్రులు, కాలనీ వాసులు, విశ్వకర్మ నాయకులు పెద్ద ఎత్తున హాజరై పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలు ఉంటు ప్రజా సమస్యల పరిష్కారంకోసం నిరంతరంగా పోరాడుతూ, విశ్వకర్మల అభ్యున్నతి కోసం విశ్వకర్మ సంఘాలను ఏకం చేసి జాతి సంక్షేమం కోసం ముందుకు సాగుతున్న కౌలె జగన్నాదం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ జాతికి ఎలాంటి సమస్యలు ఎదురైనా నేనున్నానంటూ తన సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలను ఎంతో ఓర్పుగా నేర్పుగా నిర్వహిస్తు



సమస్యలను పరిష్కరిస్తు జాతికి అండగా నిలుస్తున్న జగన్నాదం లాంటి నాయకులు సమాజానికి కావాలన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళి, గౌరవాధ్యక్షులు చెన్నయాచారి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌చారి, లీగల్ అడ్వైజర్ పగిడాల భాస్కరాచారి, మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, అరుణ, ఝాన్సీ, లక్ష్మి, బోనాల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## బ్రౌన్ బియర్ బేకరి ప్రారంభోత్సవంలో సామాజిక వేత్త వేముల జైపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా వ్యాపారులు ముందుకు సాగాలని తద్వారా వినియోగదారుల మన్ననలు పొందాలని సామాజిక వేత్త వేముల జైపాల్‌రెడ్డి సూచించారు. వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వనస్తలిపురం ఏరియా ఆసుపత్రి రోడ్డులో నూతనంగా బ్రౌన్ బియర్ బేకరీ ఏర్పాటయింది. సామాజిక వేత్త వేముల జైపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్రౌన్ బియర్ స్టోర్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన తిను బండారాలను అందించడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొందాలని, తద్వారా బ్రౌన్ బియర్ బేకరీ గుడ్ విల్ సాధించాలన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన బేకరీ ఉత్పత్తులు అందించడంలో బ్రౌన్ బియర్ బేకరీ పెట్టింది పేరన్నారు. బేకరీ నిర్వాహకులు కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన పదార్థాలకు పెట్టింది పేరుగా బ్రౌన్ బియర్ బేకరి వినియోగదారుల మన్ననలు పొందుతుందని వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి బేకరీ ఐటమ్స్ అందించడమే లక్ష్యంగా స్టోర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిఎస్ రావు, యోగా గురువు అల్లాడి పరమేశ్వర్, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, ఎన్జీఓస్‌కాలనీ నాయకులు రవిశంకర్, మధుసూదన్‌రెడ్డి, మురళి, విజయ్, రాజేంద్రప్రసాద్, శరత్, సుధీర్, మసుధన్‌రావు, ప్రమోద్, కార్పెంటర్ అసోసియేషన్ ప్రసిడెంట్ ప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకి ఘన నివాళులు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని, భారతరత్న పి వి నరసింహ రావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి చౌరస్తా వద్ద తెలంగాణ శాసన మండలి సభ్యురాలు సురభి వాణి, సామాజిక సేవకులు చిలక ఉపేందర్ రెడ్డి లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి అని, ఆయన చేసిన సంస్కరణల వల్లనే భారతదేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి మధు సూధన్ రావ్, పీ.వి. శశిదర్ రావ్, తలాటి రమేష్ నేత, సురేంద్ర కుమార్, బొడ్డుపల్లి మహేందర్, పగుడాల శ్రీశైలం, జహంగీర్, నగేష్, సంతోష్తదితరులు పాల్గొన్నారు.

# నేడే డయల్ యువర్ ఎండీ కార్యక్రమం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలిలో నేడే డయల్ యువర్ ఎండీ కార్యక్రమం జరగనుంది. ఎండీ అశోక్ రెడ్డి వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల్ని స్వయంగా స్వీకరించనున్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు ఈ ప్రోగ్రామ్ జరుగుతుంది. వివిధ డివిజన్, సర్కిల్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న మంచినీటి సరఫరా, సీవరేజీ, మీటర్, బిల్లింగ్, నల్లా కనెక్షన్, రెవెన్యూ, ఇతర అంశాలకు సంబంధించిన సమస్యల్ని వినియోగదారులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. 040- 23442881 లేదా 23442882 లేదా 23442883 నంబర్లకు కాల్ చేసి తమ క్యాన్ నంబరు గానీ, ఇంటి నెంబరు గానీ, మొబైల్ నంబరు గానీ చెప్పాల్సి ఉంటుంది. డయల్ యువర్ ఎండీ కార్యక్రమం జరిగే సమయంలో బోర్డు డైరెక్టర్లు సహా.. అన్ని సర్కిల్, డివిజన్ ఉన్నతాధికారులు ఉంటారు. వినియోగదారులు చెప్పే సమస్యల్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారు.



ఆల్వాల్ : ఓల్డ్ ఆల్వాల్ భవాని నగర్ చిన్నన్న తోట, మేకల బండ ప్రాంతాల్ని మల్కాజ్గిరి ఎమ్ ఎల్. ఏ., మర్రి రాజ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ విజయం శాంతి తో కలసి శుక్రవారం పర్యటించారు. ఈ క్రమం లో ఓ సర్వే నంబర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున, ఆ స్థలంలో అధికారిక భవనాలకు కేటాయించి, తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వంటి భవనాలను నర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓనస్ ఆస్పత్రిలో అత్యాధునిక కార్డియాలజీ విభాగం ప్రారంభం

**మీడియా సమావేశంలో వెల్లడించిన ఆస్పత్రి ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు**







హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలోని చంపాపేట ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి గుండె వైద్య చికిత్సలు అందించేందుకు ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కొత్తగా అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి వ్యవస్థాపకుడు,ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వెల్లడించారు. "ఈ విభాగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులు, నర్సులు, టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యుత్తమ స్థాయి చికిత్సలను రోగులకు అందిస్తారు. అత్యాధునిక క్యాథ్ ల్యాబ్, ఇమేజింగ్ పరికరాలు, ప్రత్యేకమైన కార్డియాక్ సర్జరీ సూట్లు తదితరాలు ఉన్నాయి. రోజువారీ పరీక్షలతో పాటు నాన్ ఇన్వేజివ్ చికిత్సలు,సంక్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు, ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు అన్నీ ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో 6,500కు పైగా శస్త్రచికిత్సలు చేసి, 1.35 లక్షల మంది రోగులకు చికిత్సలు అందించామని ఆయన చెప్పారు. ఆదివారం నాటి కార్యక్రమంలో తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఎన్.ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు అని తెలిపారు. అలాగే ఐఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ స్వప్నా సుందర్ రెడ్డి,చంపాపేట కార్పొరేటర్, బీజేపీ ఎల్బీనగర్ కన్వీనర్ వంగా మధుసూదన్ రెడ్డి, గాయత్రినగర్ కార్పొరేటర్ సబితా రాజశేఖర్ రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొంటరని వెల్లడించారు.ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగాధిపతి,సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,అత్యాధునిక సాంకేతికత, అనుభవం కలిగిన బృందంతో.. రోగులకు అత్యంత అనుకూలమైన వాతావరణం లో వారికి గుండె రక్తనాళాలకు సంబంధించిన సమస్యలనూ పరిష్కరించగలరు.మేము రోగ నివారణ, చికిత్సల దగ్గ నుంచి అత్యంత సమస్యాత్మకమైన గుండె సమస్యల కేసుల వరకు అన్నింటికీ చికిత్సలు చేయగలమని తెలిపారు. ఆస్పత్రిలో ఎలక్ట్రో ఫిజియాలజీ సేవలు, కార్డియాక్ రీహాబిలిటేషన్, 24/7 ఎమర్జెన్సీ చికిత్సలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. 2018లో 30 పడకల ఆస్పత్రిగా ప్రారంభమై, 2019లో దేశంలోనే తొలిసారిగా ఓనస్ హాస్పిటల్ ఆన్ వీల్స్ ప్రారంభించారు. 2020లో 30 పడకల నుంచి 50 పడకలకు విస్తరించి, ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సేవలనూ అందుబాటులోకి ఉంచినట్లు తెలిపారు.

# అబ్దుల్ మియా కుంటలో కబ్జాల తొలగింపులో పక్షపాతం ఎందుకు : బిజెపి





దుందిగల్ మేజర్ న్యూస్ : శంభీపూర్ గ్రామంలో అబ్దుల్ మియా కుంట నందు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో ఆక్రమణలు, 4 అక్రమ నిర్మాణాలు జరిగినాయని, కానీ గత వారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు బిజెపి పార్టీకి చెందిన టీ స్టాల్ షెడ్లను మాత్రమే తొలగించడం అన్యాయమని, చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ టిఆర్ఎస్ నాయకులు ఇతరులు తొలగించాలని శుక్రవారం బిజెపి శ్రేణులు దుండిగల్ ఎమ్మార్వోకి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆకుల సతీష్, కృాఎష్ణారెడ్డిలు మాట్లాడుతూ శంభీపూర్ గ్రామం దుండిగల్ మండలంలో అబ్దుల్ మియా కుంట పూర్తి విస్తరణం 2.53 ఎకరాలుగా ఉన్నదని, ఏ చెరువు సర్వే చేసి ప్రాథమిక నోటిఫికేషన్ 2019లో గుర్తించడం జరిగిందని, కానీ ఇటీవల కాలంలో చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో ఆక్రమించుకొని సిమెంట్ ఫ్రీ కాస్ట్ వాల్ తో రెండు చోట్ల ఆక్రమించుకొని నిర్మాణాలు, అదే విధంగా మరొకచోట కిర్బీ షీట్ తో భారీ షెడ్డు నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ ఆక్రమించుకున్న మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కొద్ది రోజుల క్రితం ఒక్క అక్రమ నిర్మాణాన్ని మాత్రమే కూల్చివేసి మిగతా వాటిని వదిలివేయడంలో ఆంతర్యమేమిటి అని ప్రశ్నిస్తున్నామని తెలిపారు. మిగిలిన చెరువు ఎఫ్ టి ఎల్ బఫెలో ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక నాయకుడువి కాబట్టే ఆక్రమణ నిర్మాణాలని కూల్చివేయకుండా కుంటి సాకులు చెబుతూ వారికి సహకరిస్తున్నారని అర్థమవుతుందన్నారు. అంతేకాకుండా అబ్దుల్ మియా కుంట ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్, అక్రమ కాంపౌండ్ వాళ్ళు నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని, చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా చెరువు ఆక్రమణకుగురి కాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోను ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు జ్ఞాన భూమిలోగల పి.వి.ఘాట్‌కు వెళ్ళి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి,బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ భారత ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు అని,దేశ ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలను ఏప్పటికి మర్చిపోరని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకుని నెక్లేక్ రోడ్డులోనిపి.వి. జ్ఞాన భూమి,పి.వి.ఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పి.వి. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి అని,దేశంలో భూసంస్కరణలు,ఆర్థిక సంస్కరణలు తేవడంతో భారతదేశం ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఏదుగుతుందని,దేశ ప్రధానిగా పి.వి. నరసింహారావు అందించిన సేవలు ఏన్నటికి మర్చిపోలేనివన్నారు.



# భారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నెక్లేస్ రోడ్డులోని పి.వి. మార్గ్‌లోని జ్ఞాన భూమిఇలో ఘనంగా భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు 103 జయంతి ఉత్సవాలకు పలువురు ప్రముఖులు పాల్గొని పి.వి.నర్సింహారావు సమాదివద్ద,చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. పి.వి.కి నివాళులు అర్పించిన వారిలో హైకోర్టు జడ్జి ఎన్.వి. శ్రవణ్‌కుమార్,రాష్ట్ర రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కరే వేణుగోపాల్,బి.సి. కమీషన్ ఛైర్మన్ కృష్ణమోహన్‌రావు, పి.వి. నరసింహారావు కుమార్తె,ఏమ్మెల్సీ వాణిదేవి,కుమారుడు పి.వి. ప్రభాకర్‌రావు,బల్దియా కమీషనర్ అమ్రాపాలి,సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,మాజీ మంత్రి కుందురు జానారెడ్డి,ప్రొ. కోదండరామ్,మాజీ ఎం.పి. వి. హనుమంతరావు తదితరులు పాల్గొని పి.వి. నరసింహారావు సమాధివద్ద పుష్ప గుచ్ఛాలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎం.ఎన్.జె.ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో 500 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ మహామ్మారి క్యాన్సర్ వ్యాధి చికిత్స రోగుల సహయకులకు అన్నదానం దేవుడు తనకు ఇచ్చిన గొప్ప వరమని ఆయన చెప్పారు. కార్యక్రమానికి తగిన ధైర్యం ఇస్తున్న కుటుంబ సభ్యులకు,బంధుమిత్రుల,కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,కుర్రాడి శ్రీనివాస్,వైదిక్,ముఖీమ్ ఖురేషి,శ్రీధర్‌నాయుడు, మహ్మద్ వహీద్,ముస్తఫా షరీఫ్,ఆసుపత్రి సభ్యులు చంద్రశేఖర్, మహ్మద్ హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు

# ఆసిఫ్‌నగర్ ఫ్రై డే డ్రై డే ఆవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న బల్దియా సానిటరి సిబ్బంది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃవర్షాకాలాన్ని పురస్కరించుకుని బస్తీల్లో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకుగాను బల్దియా సానిటరి సిబ్బంది శుక్రవారం ఆసిఫ్‌నగర్ పరిసరాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దోమలు వీపరీతంగా పెరగడంవల్ల డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్‌వంటి రోగాలబారిన పడకుండా ఉండేందుకు ఆవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సి.డి. కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి. ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంజీవని ముఖ్యమంత్రి సహాయ నిధి

## కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు సంజీవని వంటిదని, కష్టాల్లో ఉన్న వారి కోసం వెంటనే స్పందిస్తూ ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయడం గొప్ప విషయమని, ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు కార్పొరేట్ తరహా వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 130 డివిజన్ సుభాష్ నగర్ ఉషోదయ టవర్స్ నివస్తులైన సత్యనారాయణ కొడుకు సుదీప్ గత కొన్నిరోజులుగా గుండె అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేకపోవటంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000 సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మంజూరి అయినా ఎల్ వో సి పత్రాలను సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలక్యాఎష్ణ, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, గాదె వినోద్, ఎండీ రజాక్, అమెర్, దినేష్, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌరస్తా అభివృద్ధికి చర్యలు తీసుకోండి

## జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి విజ్ఞప్తి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజలు , వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న రహ్మత్‌నగర్ చౌరస్తా అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంజీ శేరిలింగంపల్లి జోన్‌కు కమీషనర్‌గా నియమితులైన ఉపేందర్ రెడ్డిని తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి శుక్రవారం కలిసి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. నగరంలోని ఇతర ప్రాంతాలకు వెల్లడానికి బోరబండ, శ్రీరాంనగర్, కార్మికనగర్, ఏస్పీఆర్‌హిల్స్ ప్రజలు నిత్యం రహ్మత్‌నగర్ చౌరస్తా గుండా ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి నెలకొనడం, వెయిల సంఖ్యలో ద్వీచక్ర వాహనాలు, వందకు పైగా ఆర్టీసీ బస్సు ట్రిప్పులు కొనసాగడంతో నిత్యం ఉదయం, సాయంత్రం వేళ్ళలో చౌరస్తాలో ట్రాఫిక్ జాం కావడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రహ్మత్‌నగర్ చౌరస్తాని అభివృద్ధి పరచడంతో పాటు కార్మికనగర్ నుండి చెక్‌పోస్ట్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టాల్సిన అవసరముందని కోరారు. త్వరలో డివిజన్‌లో పర్యటించి మీ సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై ఉన్నత ఉధికారులతో చర్చించి చౌరస్తా అభివృద్ధికి కృషి చేస్తానని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు సీఎన్.రెడ్డి రహ్మత్‌నగర్‌లోని తన కార్యాలయంలో తెలిపారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో కొలువైన అతిపురాతన దేవాలయమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవస్థానం లో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వాహ్యంచారు. దేవాదాయ పర్యవేక్షణాధికారి డి. రవి కుమార్ సమక్షంలో హుండీని తెరిచి లెక్కించడం జరిగింది. మూడు మాసములకు గాను 2,91000/-రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థపకులు రాజ్ గోపాల్ సాయించార్,కార్య నిర్వహనాధికారి మఠం వీరేషం,ఆల్వాల్ జె. ఏ. సి., నాయకులు సురేందర్ రెడ్డి,స్థానిక భక్తులు బి. వి. రాంచందర్ రావు,బి. ఎన్. శివ రామకృష్ణ,రేఖ, హైమావతి, మంజుల,శ్రీనివాస్, పద్మ, నిర్మళా రెడ్డి, కవిత,వసంత, తిరుపతి,రవి చంద్ర, భావన,ప్రమోద్,కల్యాణి,పరిమళ,శిరీశా, యమున, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఎన్నిక







నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి రవి ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నిబంధనల ప్రకారం పట్టణ ఆరోగ్య కేంద్రం కూకట్పల్లి ప్రాంగణంలో కుత్బుల్లాపూర్ యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మూడు సంవత్సరాల కాలానికి 2024 – 2027 వరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి భరత్ కుమార్ ప్రకటించారు. అధ్యక్షురాలుగా ఎస్ డి నజీమా, కార్యదర్శిగా బి. జ్యోతి, కోశాధికారిగా ఎం. సత్య జ్యోతి, ఉపాధ్యక్షుడు ఎన్ ఎస్ కే అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ నక్క తిరుమల, ఆర్గనైజింగ్ సెక్రటరీ జుబేర్ ఖాన్, ప్రచార కార్యదర్శి కె. రాఘవేంద్ర, ఈ.సీ. సభ్యురాలుగా టీ . పద్మ, ఈ.సీ. సభ్యుడు బి మహేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా కోశాధికారి ఈఎస్ఎస్ గిరికాంత్ రవి చంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీచంద్, జాయింట్ సెక్రటరీ వి.కొండల్ రావు, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు కె.వేణుగోపాల్, మల్కాజిగిరి యూనిట్ సెక్రటరీ అరుణ, మల్కాజిగిరి ఉపాధ్యక్షురాలు కె.అనిత, కార్యదర్శి మెడికల్ అండ్ హెల్త్ ఫోరం సెక్రటరీ, వినయ్ గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు నిధుల కోసం దరఖాస్తు చేసుకోండి

### ఎమ్మెల్యే ముఠా గోపాల్!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాల ఉత్సవాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్మాణ కమిటీలు గాంధీనగర్ డివిజన్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాని కాచిగూడ లోని తుల్జా భవాని అసిస్టెంట్ కమిషనర్ (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కార్యాలయంలో గాని దరఖాస్తు పత్రాలను అందజేయగలరని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఒక ప్రకటనలో కోరారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివరాలకు ముచ్చ కుర్తి ప్రభాకర్ ఫోన్ నంబర్ 9392222117 సంప్రదించగలరని ఆయన కోరారు ఆషాడ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు జూలై మూడో తారీకు లోపు అందజేయగలరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు



కాప్రా,మేజర్ న్యూస్..రానున్న వానా కాలంతో తీసుకోవాల్సిన జాగత్ర లపై శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఉప కమీషనర్ ముకుంద రెడ్డి అధ్యక్షతన వివిధ అధికారులతో, సర్కిల్ డివిజన్ల కార్పోరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు హరిలాల్, వెంకట్ రమణ,కార్పోరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, జెరిపోతుల ప్రభుదాస్,బోంతు శ్రీదేవి, దేవందర్ రెడ్డి, సర్కిల్ లోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోల్కొండ డివిజన్‌లో విడిసిసి రోడ్లు-సివరేజీ పైప్‌లైన్లను పరిశీలించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం గోల్కొండ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విడిసిసి రోడ్లు,సివరేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మియామీ గల్లీ కేఫ్ హుక్కా పార్లర్‌పై దాడులు నిర్వహించిన వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా హుక్కా సెంటర్‌ను నడుపుతున్న మియామీ గల్లీ కేఫ్‌పై వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి,హుక్కా యాజమాని,సిబ్బంది, మరో 15 మంది కస్టమర్లను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మియామీ గల్లీ కేఫ్ పేరిట హుక్కా కేంద్రాన్ని నడుపుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, పోలీసులు హుక్కా సెంటర్‌పై దాడులు నిర్వహించి, కేఫ్ యాజమానిని,ఉద్యోగ సిబ్బందితోపాటు మరో 15 మంది కస్టమర్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వారివద్దనుంచి 28 హుక్కా ఫ్లేవర్ బాక్సలు,48 హుక్కా కుండలు,36 పైప్‌లు, చిమ్నీలు,విద్యుత్ హీటర్లు,7 టాంగ్స్,200 హుక్కా ఫీల్టర్స్,4 కోల్ బాక్సలు,రెండు రోల్ సిల్వర్ ఫైయిల్స్,7 స్వీపింగ్ మిషన్ అండ్ పేమెంట్ స్కానర్స్,రెండు వాకీ టాకీ చార్జర్లు,మొత్తం కల్పి రూ.1,02,000 విలువైనవని,వాటన్నింటిని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,ఎస్.ఐ.ఎన్. రంజీత్ కుమార్,జి. నవీన్,బి. అర్విందు గౌడ్‌తోపాటు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ వ్యవస్థలో సంస్కరణలు, సేవే పరమావధిగా .. 'ఉత్తమ లైబ్రేరియన్' మాధవరం సుబ్బలక్ష్మి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః మాధవరం సుబ్బలక్ష్మి గ్రేడ్ -1 లైబ్రేరియన్. చిక్కడపల్లి సీసీఎల్‌ల్లో సేవలు అందిస్తున్నారు. తల్లిదండ్రులు- అసీసమ్మ, దేవసహాయం (ఎంబీబీయస్ చిల్డ్రన్ స్పెషలిస్ట్). స్వస్థలం దేవరకొండ. బీఏ , బీఎస్‌డబ్ల్యూ, బ్యాచులర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, బీటీహెచ్(బ్యాచులర్ ఆఫ్‌థియోలజీ) సుబ్బలక్ష్మి విద్యార్హతలు. 1994 గ్రేడ్ 3 లైబ్రేరియన్‌గా మోతె మండలం, నల్గొండ జిల్లాలో తొలిసారి బాధ్యతలు స్వీకరించారు. 12యేళ్ళుసేవలు అందించిన అనంతరం చారిత్రాత్మక సూర్యాపేట గ్రంథాలయంలో గ్రేడ్3లైబ్రేరియన్ గా ఉంటూ గ్రేడ్1 స్థాయి ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు. 2015-2023 వరకు సూర్యాపేట లైబ్రరీలో సేవలు అందించారు. లైబ్రరీ నూతన భవన నిర్మాణానికి విశేష కృషిచేయడమే గాక, తన వంతు దాతృత్వాన్ని కూడా అందించారు. 2015-2018వరకు పెన్‌పహాడ్‌లో, దేవరకొండలో 2018-2021 వరకు గ్రేడ్ 2 లైబ్రేరియన్‌గా సేవలు అందించారు. 2021నుండి హైదరాబాద్ సిటీసెంట్రల్ లైబ్రరీలో గ్రేడ్ 1 లైబ్రేరియన్‌గా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించారు మాధవరం సుబ్బలక్ష్మి. సూర్యాపేటలో పనిచేసేటప్పుడు రెండంతస్థుల లైబ్రరీ నూతన భవన నిర్మాణానికి, నల్గొండలో ఆళ్వారుస్వామి విగ్రహ స్థాపనకు కృషిచేసారు. దేవరకొండలో లైబ్రరీకి 500గజాల స్థలాన్ని సంపాదించడంలో కలెక్టర్‌తో ముఖాముఖి చర్చలు జరిపి సాధించారు. మల్లేపల్లి గ్రంథాలయానికి సైతం స్థలాన్ని సేకరించి అందించారు. 2015లో నల్గొండ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గ్రంథాలయ సంస్థలో విశేష సేవలు అందించినందుకు గాను ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డును,ప్రశంసలను అందుకున్నారు. దైవ భక్తి ఎక్కువ ఉన్న మాధవరం సుబ్బలక్ష్మి తన అభివృద్ధికి దైవకృపే కారణమని ప్రగాఢంగా విశ్వశిస్తారు. తండ్రి వైద్యుడు. సమాజసేవకుడు. పేదలకు , బాలలకు తన వైద్యసేవలను అందించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ తరఫున వైద్యసేవలను అందించారు. అదే స్ఫూర్తితో మాధవరం సుబ్బలక్ష్మి సమాజసేవలో బ్యాచులర్ డిగ్రీ , థియోలజీలో బ్యాచులర్ డిగ్రీ సాధించి గ్రంథాలయ వ్యవస్థ సమాజసేవలో భాగంగా భావించి తీవ్రమైన పోటీలో కూడా ప్రతిభ చూపి లైబ్రేరియన్ గా నాడు ఈ వ్యవస్థలోకి అడుగిడారు. నేషినల్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నడిచే గ్రంథాలయాన్ని చూసి ఆకర్షింపడి ఈ వ్యవస్థలోకి వచ్చిన్నట్లు ఆమె పేర్కొన్నారు. లైబ్రేరియన్‌కాకుంటే లాయర్‌గా తాను తయారయ్యేదానినని ఆమె పేర్కొన్నారు. మరో రెండేళ్ళ లైబ్రరీ సేవలు అనంతరం తాను పూర్తి సమాజసేవ కి అంకితమవ్వాలని సంకల్పించిన్నట్లు ఆమె తెలిపారు. నిస్వార్థ సేవ, అప్పగించిన బాధ్యతలను నూరుశాతం ప్రతిభావంతంగా నిర్వహించడం, లైబ్రరీ వ్యవస్థలో సంస్కరణలకై నిరంతరం తపించే మాధవరం సుబ్బలక్ష్మి రేపు ఆదివారం శ్రీవట్టికోట ఆళ్వారుస్వామి స్మారక ప్రతిభాపురస్కారంతో పాటు కళాకౌముది బిరుదును అందుకుంటున్నారు. ఈమేరకు మాధవరం సుబ్బలక్ష్మి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# ఎమ్మెల్యే వివేకానందను కలిసిన అవని గార్డెన్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కొంపల్లి మున్సిపాలిటీ అవని గార్డెన్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానందని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృాఎద్ధిలో సంక్షేమ సంఘాలు భాగస్వాములు అయినప్పుడే కాలనీ మరింత అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, అధ్యక్షులు వై. రాజా రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి శేశవరావు, కోశాధికారి కె. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సతీష్, కమిటీ సభ్యులు రాజు, గోవర్ధన గౌడ్, నారాయణరెడ్డి, గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ నుండి నాదర్గుల్‌కు వెళ్లే ప్రధాన రహదారిని పట్టించుకోండి...?

▶▶ కార్పొరేషన్ కమిషనర్ రఘుకు వినతి ▶▶ 27వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 28): బడంగ్పేట్ నుండి నాదర్గుల్ కు వెళ్లి ప్రధాన రహదారిని బాగు చేయాలని కమిషనర్ రఘుకు 27వ డివిజన్ కార్పొరేటర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఎ ు ేవా శ ్ ్ం ం నియోజకవర్గంలోని బడంగ్పేట్ నుండి నాదర్గుల్ వెళ్లే రహదారి గత సంవత్సరం హెచ్‌ఎండిఏ నిధులు మంజూరు అయ్యి టెండర్ ప్రక్రియ పూర్తి అయినా పనులు ప్రారంభం కాలేదని అట్టి పనులను తక్షణమే ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని ఇట్టి పనులను సదరు కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలి వేయడంతో గత 20, 25 రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలతో వాహనదారులు గుంతల్లో పడి తీవ్ర గాయాలకు గురి కావడం జరిగిందని, కావున తక్షణమే ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అత్యవసరంగా భావించి ఇట్టి పనులను పూర్తి చేయవలసిందిగా 27వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డితోపాటు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

# అభినందన



నూతనముగా నియమితులైన పౌర గ్రంథాలయ సంస్థ ఇన్చార్జి సంచాలకులు ...రాజు ఎవీయిన్ రాజు ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు గ్రంథాలయ ఉద్యోగులు.. కలిసిన వారిలో తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ అధ్యక్షులు శాగంటి అయోధ్య గారు, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ కార్యదర్శి నూర్ సింగ్ గారు మరియు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రీకాంత్, రామాంజనేయ రెడ్డి, విపిన్ కుమార్ మరియు భోనగిరి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆంజనేయులు ఉన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్



ఆల్వాల్ సర్కిల్,135, దువిజన్ ఇందిరా నగర్ మీ సేవ సెంటర్ వద్ద చేతి బోరు స్థానికులకు ఇంబంధి గా ఉన్న విషయం తెలుసుకున్న కార్పొరేటర్ తన స్వంత ఖర్చులు 6,000 రూపాయలతో బోరు ను మరమ్మత్తు చేసి అందుబాటులో కీ తీసుకువచ్చారు. కార్యక్రమంలో నాయకులు సంపత్, జమేధార్, మురళి, అంజయ్య, మైవాన్, మోసిన్, సత్యనారాయణ, ప్రభాకర్, సురేష్,లు పాల్గొన్నారు.

# క్రీడలు ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయి

★ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 28): క్రీడలు బాలబాలికలకు యువతి యువకులకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలగజేస్తాయని అందుకే యువతి యువకులు బాలబాలికలు ఆటల వైపు కూడా దృష్టి సారించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీకేఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టికేఆర్ టి20 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొని ఆటల్లో గెలు పొందిన జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ ,నిర్వాహకులు బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆర్టీసీ సమస్యలలై ప్రయాణికులు 'డయల్ యువర్ ఆర్‌ఎం'కు సూచనలు అందివ్వాలి'

మషీరాబాద్,మేజర్ న్యూస్ ః సికింద్రాబాద్ రీజియన్ డయల్ యువర్ ఆర్ఎం-ఆర్టీసీ మనుగడకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి ఆర్టీసీ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమాన్ని శనివారం 29జూన్ సాయంత్రం గం.3-గం.4 మధ్య నగర ప్రజలు ఫోన్ చేసీ ఆర్టీసీతో తమ అభిప్రాయాలపు పంచుకోవచ్చునని ఆర్టీసీ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రాంతీయాధికారి ఖుస్రోఖాన్ సమాధానాలిస్తారు. 9959900808 కూకట్‌పల్లి డివిజన్‌లో కూడా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 9959226148కు డయల్ చేయాలని తెలిపారు. పలు డిపోమేనేజర్ల నెంబర్లు ఇవ్వబడ్డాయి. ప్రయాణికులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెచ్‌సీయు-9959226132, జీడిమెట్ల-9959226150, మేడ్చల్-9959226152, మియాపూర్2-9959226420, చెంగిచర్ల-7893088433, కంటోన్మెంట్ -9959226143, హకీంపేట-9959226144, కుషాయిగూడ-9959226145, రాణిగఃజ్-9959226147,ఉప్పల్-9959226140 డయల్‌చేయాలి ఈమేరకు టీఎస్ఆర్‌టీసీ ప్రాంతీయ అధికారి ఖుస్రో షాఖాన్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# 'రామచిలుక' అనువాద కథలు ఆవిష్కరణ నేడు..

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రామచిలుక-అనువాద కథలు సంపుటి మలయాళ మూలం-పీఎస్ శ్రీధరన్ పిళ్ళై తెలుగు సేత-ఎల్ ఆర్ స్వామి ఆవిష్కరణ సభ తెలంగాణ గవర్నర్ కార్యాలయంలో -రాజ్‌భవన్‌లో నేడు శనివారం జూన్29 న 11గం.లకు నిర్వహిస్తున్నారు. సీపీ రాధాక్రిష్ణన్ (తెలంగాణ,జార్ఖండ్ గవర్నర్), పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, పీఎస్ శ్రీధర్ పిళ్ళై రచయిత, గోవాగవర్నర్, కవి కే.శివారెడ్డి, ఎన్.రామచందర్‌రావు, ఎల్ఆర్ స్వామి, డా.రూప్‌కుమార్ డబ్బీకర్, గుడిపాటి వెంకటేశ్వర్లు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్‌ఎంసీ నూతన కమీషనర్ గా నియమితులైన ఐఏఎస్ అధికారిణి అమ్రపాలి ని శుక్రవారం ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,జెరిపోతుల ప్రభుదాస్, శాంతి సాయిజైన్ శేఖర్,మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,సాయిజైన్ శేఖర్,మహేష్ గౌడ్,నవీన్ గౌడ్,జెట్ట కిషోర్,ప్రవీణ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11కేవీ వోల్వో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12-00 నుండి 12-30 వరకు, అలాగే 11కేవీ జీపీఆర్ ఫీడర్ లో 1 గంటల నుండి 1:30 గంటల వరకు ఐడిపిఎల్ కాలనీ, జీపీఆర్ లేఅవుట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.